వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

చిలుకూరు మండలం నారాయణపురంలో వరద బాధితులకు నిత్యావసరాలు అందిస్తున్న తాసీలార్ ధ్రువకుమార్

చిలుకూరు, సెప్టెంబర్ 6 : మండలంలోని నారాయణపురం గ్రామంలో వరద బాధితులకు ప్రభుత్వం అందించిన బియ్యం, నిత్యావసరాలను తాసీల్దార్ ధ్రువ కుమార్, ఎంపీడీఓ గిరి బాబు శుక్రవారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాధితులకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. మొత్తం 62 మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జగదీశ్, ఆర్ఐలు, మంత్రి ప్రగడ సీతారామచందర్‌రావు, శ్వేత, గ్రామ కార్యదర్శి కవిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిత్యావసర కిట్లు పంపిణీ

అనంతగిరి : మండలంలోని గోండ్రియాలలో వరద బాధితులకు తాసీల్దార్ హిమబిందు శుక్రవారం నిత్యావసర కిట్లు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు వినయ్‌కుమార్. బాబురావు, రమేశ్, కోటేశ్వరరావు, నగేశ్, రెవెన్యూ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు వివరాలు అందించాలి : ఏడీఏ ఎల్లయ్య

నడిగూడెం : కాగిత రామచంద్రాపరం వద్ద గండి పడిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ ఎల్లయ్య

కోదాడ, సెప్టెంబర్ 6 : వర్షాలతో పంట నష్టపోయిన రైతులు ఈ నెల 12లోపు వివరాలను అందించాలని పట్టణ సహాయ వ్యవసాయ సంచాలకుడు ఎల్లయ్య అన్నారు. మండల పరిధిలోని కాగితరామచంద్రాపురంలో నష్టపోయిన పంట పొలాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏఓ దేవప్రసాద్, ఏఈఓలు రేణుక, పిచ్చయ్య, రైతులు పాల్గొన్నారు.

పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలి : నరసింహారావు

మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు

మోతె/నేరేడుచర్ల/గరిడేపల్లి/ సూర్యాపేట రూరల్/ హుజూర్‌నగర్ సెప్టెంబర్ 5 : గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రతిరోజు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహారావు అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మోతె మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్‌లో శుక్రవారం పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీపీఓ శ్రీవాణి, ఎంపీడీఓ ఆంజనేయులు, ఏసీడీపీఓ సాయిగీత, అంగన్‌వాడీ సూపర్ వైజర్ జ్యోతి, పీహెచ్ఎన్ జయ, టీచర్లు పాల్గొన్నారు.

అదే విధంగా నేరేడుచర్ల, గరిడేపల్లి, సూర్యాపేట రూరల్, హుజూర్‌నగర్ మండల కేంద్రాలతో పాటు పరిధిలోని గ్రామాల్లో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, టీచర్లు, చిన్నారులు పాల్గొన్నారు.

వైభవంగా నృసింహుడి కల్యాణం

నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, సెప్టెంబర్ 6 : మండల పరిధిలోని మట్టపల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నృసింహుడి నిత్యకల్యాణం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయ పురవీధుల్లో గరుడ వాహనంపై స్వామి వారిని ఊరేగించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నేరేడుచర్ల, సెప్టెంబర్ 6 : మండలంలోని లాల్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన గొడ్డెలి ఎల్లమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.45వేల చెక్కును బీపీపీ మండలాధ్యక్షుడు పార్థనబోయిన విజయ్‌కుమార్ శుక్రవారం అందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 6 : రాష్ట్ర వ్యాప్తంగా 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు నిర్వహించే కంటి పరీక్షల్లో భాగంగా శుక్రవారం స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో కూడా నిర్వహించారు. ఆప్తమాలజిస్ట్ జగన్, హెచ్ఎం బట్టు మధు, ఫార్మాసిస్ట్ వనం నాగరాజు, ఉపాధ్యాయులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

HOUSE FOR SALE

★4BHK Duplex Villa 2200 Sft. in 300 Yds. in Doctors Cly., Behind White House, S/F, Just 10 Min. Walk to Metro, Malls. Rs. 3.50 Cr. 7671062499.
NT-326244

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.

యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.

వివరాల కోసం సంప్రదించండి
Suryodaya Colony
Near Kamineni Hospital, LB Nagar
Hyderabad-500074
Cell: 8499000333
You Can Also Send your Details to
hrsribalajiads@gmail.com

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ సల్లగూండ.

సల్లగూండ : 9182777626	సల్లగూండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తొలుపులి : 9182777638

చింతలపాలెం : వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


నడిగూడెం : రైతులకు పరిహారం అందించాలని తాసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రైతులను ఆదుకోవాలి : బీఆర్ఎస్

చింతలపాలెం, సెప్టెంబర్ 6 : వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.50 వేలు ఆర్థికసాయం చేసి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మోర్తాల వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలో వర్షాలకు దెబ్బతిన్న పత్తి, మిర్చి పంటలను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా షరతుల్లేని రుణ మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రామకోటిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మహత్యం, మండల నాయకులు మైబెల్లి, శంభిరెడ్డి, శ్రీనివాస్‌రావు, నరేశ్, లక్ష్మారెడ్డి, శివారెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించాలి : నర్సిరెడ్డి

నడిగూడెం : వర్షాలతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాగితరామచంద్రాపురం వద్ద సాగర ఎడమకాల్వకు పడిన గండితో వందలాది మంది రైతులు నష్టపోయారన్నారు. వెంటనే గండిని పూడ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతులకు ఎకరానికి రూ.50 వేలు చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మారుతి ఉపేందర్, గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి, అనంతుల ఆంజనేయులు, భోనగిరి ఉపేందర్, బొల్లం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరగోవిందు, శ్రీనివాస్‌రావు, గురుస్వామి, రవి, గుజ్జా కోటయ్య పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే పూజించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, డీఎస్పీ రవి

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 6 : మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి, ప్రశాంత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, డీఎస్పీ రవి అన్నారు. గణేశ్ మండపాలు, విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి పబ్లిక్‌క్లబ్‌లో శుక్రవారం డీఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతి సంఘం సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నవరాత్రులు, శోభాయాత్ర సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉత్సవ కమిటీ సభ్యులకు వివరించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, కమిషనర్ బి.శ్రీనివాస్, కౌన్సిలర్లు, సీఐ రాజశేఖర్, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

డీజేలకు అనుమతి తప్పని సరి : సీఐ

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 6: వినాయక చవితి సందర్భంగా నియోజకవర్గంలో డీజేలకు తప్పని సరిగా అనుమతి తీసుకోవాలని సీఐ చరమందరాజు అన్నారు. సర్కిల్ కార్యాలయంలో శుక్రవా రం డీజే యాజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం 17మందిని తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఎస్ఐలు ముతయ్య, నరేశ్ పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్ఐ

నూతనకల్ : గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ మహేందర్‌నాథ్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేస్తామన్నారు. నిమజ్జనాల్లో డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు.

డీపీఓ సురేశ్ కుమార్ బదిలీ

బదిలీపై వెళ్తున్న డీపీఓ సురేశ్‌కుమార్‌తో కార్యాలయ సిబ్బంది

సూర్యాపేట, సెప్టెంబర్ 6 : జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ కుమార్ బదిలీ అయ్యారు. ఆయన్ను వనపర్తి జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా శుక్రవారం రిలీవ్ అయ్యారు. సూర్యాపేట డీపీఓగా డీఎల్‌పీఓ కె.నారాయణరెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వం కొత్త డీపీఓను నియమించే వరకు ఈయన విధులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది సురేశ్ కుమార్‌ను సన్మానించి విడ్కోలు పలికారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ అప్పారావు, మధు, శ్రీనివాస్, మాధవరెడ్డి, రఘు, తిలక్, కృష్ణయ్య, వెంకట్‌రెడ్డి, శ్రావణి, సురేశ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 6 : సూర్యాపేట లయన్స్‌క్లబ్ ప్రాజెక్టు ఆఫీసర్ ఫిరోజ్ కుమార్, కోశాధికారి మీలా వంశీ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ సర్వీస్ సెంటర్‌లో పలువురు ఉపాధ్యాయులను శుక్రవారం రాత్రి సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కన్వీనర్ పటేల్ నర్సింహారెడ్డి, కో-కన్వీనర్ నూకల వెంకట్‌రెడ్డి, రీజినల్ చైర్మన్ గుడిపుడి వెంకటేశ్వర్‌రావు, సెక్రటరి వెంపటి శభరీనాథ్, న్యాయవాది బొమ్మగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఊరెల్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి : డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

కోదాడ రూరల్, సెప్టెంబర్ 6 : రెండ్రోజులు సెలవుల నేపథ్యంలో సొంతూర్లకు వెళ్లేవారు విలువైన వస్తువులు, నగదు ఇంట్లో పెట్టవద్దని డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండ్లకు తాళాలు వేసి పక్కింటి వారికి తెలియజేసి వెళ్లాలన్నారు.

విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలి : విమల

తిరుమలగిరి, సెప్టెంబర్ 6 : విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలని హెల్త్ ఎడ్యుకేటర్ విమల అన్నారు. మున్సిపాలిటి పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు నిరాశ, ఒత్తిడికి గురి కావొద్దన్నారు. కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ వేముల బాలరాజు, ఏఎన్ఎం కలమ్మ పాల్గొన్నారు.

నేడు, రేపు వ్యవసాయ మార్కెట్‌కు సెలవు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 6 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌కు నేడు, రేపు సెలవు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ సెక్రటరీ సంతోశ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, వ్యాపారులు గమనించి సహకరించాల్సిందిగా కోరారు.

రియల్ హీరో సుభాన్‌కు నగదు

మునగాల, సెప్టెంబర్ 6 : మండల కేంద్రంలోని ట్రినిటీ పాఠశాల విద్యార్థులు ఖమ్మం ప్రకాశ్‌నగర్ బ్రిడ్జిపై తొమ్మిది మందిని కాపాడిన రియల్ హీరో సుభాన్‌కు అందించాలని శుక్రవారం రూ.2,500 నగదును స్థానిక రెవెన్యూ అధికారికి అందించారు. పాఠశాల డైరెక్టర్ జానకి వనజ, ప్రిన్సిపాల్ ఎం.జాకబ్‌రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఆర్థికసాయం

కోదాడటౌన్, సెప్టెంబర్ 6 : వరదల్లో నష్టపోయిన పట్టణానికి చెందిన ఇద్దరు, అనంతగిరి మండలం గోండ్రియాల గ్రామానికి చెందిన ముగ్గురు జర్నలిస్టులకు రూ.11 వేల చొప్పున చెక్కులను ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ పట్టణాధ్యక్షుడు పడిశాల రఘు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షుడు కారింగుల అంజన్నగౌడ్ ఆదేశాల మేరకు చెక్కులు ఇచ్చినట్లు తెలిపారు.

మిడ్‌వెస్ట్ కంపెనీలో సీఎంఓ అధికారుల పరిశీలన

కోదాడ రూరల్, సెప్టెంబర్ 6 : మండల పరిధిలోని చిమిర్యాల, మంగళితండా గ్రామాల మధ్య గల మిడ్‌వెస్ట్ గ్రానెట్ కంపెనీని శుక్రవారం సీఎంఓ అధికారులు పరిశీలించారు. కంపెనీకి సంబంధించిన డంపింగ్ యార్డులో రాతిగుండ్ల వల్ల నాలుగు రోజుల క్రితం వచ్చిన వరదలకు సర్వే నంబర్ 185, 198 రెవెన్యూ పరిధిలోని శరత్‌చంద్ర, ముండ్రా రంగమ్మకు చెందిన 15 ఎకరాల వరిపంట పూర్తిగా కొట్టుకు పోయిందని ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారులు పంట పొలాలను పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ నర్సింహారెడ్డి, మైనింగ్ ఏడీ రఘునందన్‌రెడ్డి, ఏజీ విజయరాజు, మైనింగ్ సర్వేయర్ సీహెచ్ వెంకట్, కోదాడ ఆర్ఐ శశిధర్, సర్వేయర్ నాగరాజులు పాల్గొన్నారు.

బేస్ బాల్ జిల్లా జట్ల ఎంపిక

చింతలపాలెం, సెప్టెంబర్ 6 : నిర్మల్ జిల్లాలో ఈ నెల 14,15,16 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్ బేస్ బాల్ క్రీడా పోటీలకు జిల్లా జట్ల ఎంపిక పూర్తయిందని బేస్ బాల్ జిల్లా కార్యదర్శి షేక్ ఉస్మాన్ తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం నిర్వహించిన బేస్ బాల్ జిల్లా జట్టు ఎంపికకు 60 మంది బాల, బాలికలు హాజరయ్యారు. వీరికి పోటీలు నిర్వహించి జట్టును ఎంపిక చేశారు. పోటీలను ముఖ్య అతిథిగా ఎస్ఐ సైదిరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాసచారి, ఉపాధ్యాయులు శ్రీను, ఫాతిమ, జ్యోతి, నిర్మల కుమారి పాల్గొన్నారు.

ఎంపికైన బాలుర జట్టు : వరుణ్, మునాఫ్, రాజా, నాగుల్ షరీఫ్, సుధాకర్, శశికుమార్, సునీల్, జాని పాషా, రాము, హరీశ్, జశ్వంత్, నరేందర్, కార్తీక్, వెంకట గోవర్ధన్, గణేశ్, మొహమ్మద్ ఇబ్రహీం, భాను ప్రకాశ్

బాలికలు : శ్రావ్య, సానియా, జ్ఞనశ్రీ, ముబీన, అమృత, హర్షిత, లావణ్య, ఆశ, వీరమణి, పవిత్ర, వాసంతి, జాహ్నవి, అదిన బతూల్, అదిబా బతూల్

సదరమ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట, సెప్టెంబర్ 6 : సదరమ్ క్యాంపులను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఓ అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 10, 11, 13, 18, 19, 24, 25, 27 తేదీల్లో ప్రభుత్వ జనరల్ దవాఖానలో క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతకు ముందే మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని కోరారు. ఈనెల 9 నుంచి స్లాట్ బుకింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 6 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలో 2024-25 సంవత్సరానికి గానూ కామర్స్ బోధించుటకు గెస్ట్ లెక్చరర్‌గా పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50శాతం, ఇతరులు 55శాతం మార్కులతో డిగ్రీ, పీజీ పాస్ అయి ఉండాలని సూచించారు. ఈనెల 10వ తేదీ లోపు దరఖాస్తులను ప్రభుత్వ కళాశాలలో సమర్పించాలని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చివ్వెంల, సెప్టెంబర్ 6 : మండలంలోని వల్లభాపురం శివారు ఎన్‌హెచ్ 65పై రోడ్డు ప్రమాదంలో శుక్రవారం వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూర్.ఎస్ మండలం పాత సూర్యాపేట గ్రామానికి చెందిన కుంచం పాపయ్య (44) కోదాడ శివారులో గల ఓ క్రషర్ మిల్లులో పని చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. రెండ్రోజులు సెలవు ఉండడంతో శుక్రవారం బైక్‌పై సొంత గ్రామానికి వస్తుండగా విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు.. పాపయ్య ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో పాపయ్యకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. పాపయ్య తమ్ముడు కుంచం శంభయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

డెంగ్యూతో కోదాడ మాజీ జడ్పీటీసీ మృతి

కృష్ణకుమారి (ఫైల్)

కోదాడ రూరల్, సెప్టెంబర్ 5 : కోదాడ మాజీ జడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి(45) డెంగ్యూ జ్వరంతో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. మృతురాలికి భర్త శేషు, కుమారుడు ఉన్నారు. మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నంబాబు, డాక్టర్ సుబ్బారావు, సాధినేని అప్పారావు, పీఏసీఎస్ చైర్మన్లు నలజాల శ్రీనివాస్‌రావు, నంబూరి సూర్యం, శంకర్‌శెట్టి కోటేశ్వర్‌రావు, శెట్టి విజయభాస్కర్, రావెళ్ల సీతారామయ్య, మాజీ స్పర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కృష్ణరెడ్డి నివాళులర్పించారు.

కేంద్ర మంత్రులకు కలెక్టర్, ఎస్పీ స్వాగతం

కేంద్ర మంత్రులకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ నందలాల్

మోతె, సెప్టెంబర్ 6 : మండల పరిధిలోని సింగరేణి టోల్ ప్లాజా సమీపంలో గల హెలీప్యాడ్ దగ్గర.. ఖమ్మం జిల్లాలో రైతులతో సమీక్ష నిర్వహించేందుకు వచ్చిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, హోమ్ శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ దిగారు. దీంతో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ వారికి స్వాగతం పలికారు.

కొణతం దిలీప్ అరెస్ట్ అమానుషం : బీఆర్ఎస్

మాట్లాడుతున్న పసులేటి నరసింహారావు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 6 : బీఆర్ఎస్ డిజిటల్ మీడియా స్టేట్ డైరెక్టర్ కొణతం దిలీప్‌ను పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకోవడం అమానుషమని హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో నకిలీ వార్తలు సృష్టించి, ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా కొన్ని మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానల్స్ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ పబ్బం గడపుతున్నారన్నారు. కాంగ్రెస్ పనితీరుపై తనదైన శైలితో ప్రజలను జాగృతం చేస్తూ, ఇచ్చిన హామీలు, చేస్తున్న ప్రచార ఆర్భాటాలను ఎక్కడిక్కడ ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నాడనే అక్కసుతోనే దిలీప్‌పై ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టిందని ఆరోపించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగార్జున, సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, నాగులవంచ వాసు, ఇంజమూరి శంకర్, కొత్త నాగయ్య తదితరులు ఉన్నారు.

కల్వర్టు నిర్మించాలని ఎంపీడీఓకు వినతి

కల్వర్టు వద్ద ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న రైతులు

చిలుకూరు, సెప్టెంబర్ 6 : మండల కేంద్రంలోని పాత చిలుకూరు శివాలయం వీధి నుంచి బేతవోలు పంట పొలాలకు వెళ్లే రోడ్డులో రైతు వేదిక వద్ద గల కల్వర్టు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్నది. తక్షణమే ఆ స్థానంలో కొత్తడి నిర్మించాలని కోరుతూ మండల రైతులు శుక్రవారం ఎంపీడీఓ గిరిబాబుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రైతులు కొండా సోమయ్య, కాసాని అంజయ్య, ఆంజనేయులు, గణేశ్, సుల్తాన్, వెంకటి, నారాయణ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : మీరా

మాట్లాడుతున్న బాలల పరిరక్షణ జిల్లా అధికారి షేక్ మీరా

నడిగూడెం, సెప్టెంబర్ 6 : ప్రతి ఆడబిడ్డ బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని బాలల పరిరక్షణ జిల్లా అధికారి షేక్ మీరా అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాలో ఆలోచనా విధానం-విద్యార్థి పాత్రపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో అధికారి శ్రీ లక్ష్మి, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

పత్తిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి : కేవీకే

రేపాలలో పత్తిపంటను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్త కిరణ్

మునగాల, సెప్టెంబర్ 6 : పత్తిలో రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని గరిడేపల్లి కేవీకే శాస్త్రవేత్త ఎ.కిరణ్ అన్నారు. మండల పరిధిలోని నర్సింహులగూడెం, రేపాల గ్రామాల్లో పంటలను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో జి.సంతోశ్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి : సీఐ రాము

కోదాడ రూరల్, సెప్టెంబర్ 6 : విద్యార్థులు, యువత ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీఐ రాము అన్న